క్లుప్తంగా

వధూవరులను ఆశీర్వదించిన మంత్రి సురేష్



వధూవరులను ఆశీర్వదిస్తున్న మంత్రి సురేష్

టంగుటూరు: ఒంగోలులోని బాలాజీ తిరుపతిరావు కళ్యాణ మండపంలో బుధవారం రాత్రి టంగుటూరు మండలం జయవరం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు మల్లవరపు బ్రహ్మారెడ్డి ద్వితీయ కుమారుడు హర్షవర్ధన్‌రెడ్డి, ప్రియాంక వివాహానికి మంత్రి, కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్ హాజరై ఆశీర్వదించారు. మేదరమిట్ల భరత్‌రెడ్డి, మల్లవరపు జయరామిరెడ్డి, కంజుల అంజిరెడ్డి, మల్లవరపు పేరమ్మ, మల్లవరపు కృష్ణారెడ్డి, అన్నెం తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొగాకు గరిష్ట ధర రూ.232



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న శ్రీనివాసరావు

టంగుటూరు: స్థానిక వేలం కేంద్రానికి గురువారం కారుమంచి క్లస్టర్ గ్రామాల రైతులు 776 బేళ్లు తీసుకురాగా 667 కొనుగోలయ్యాయి. వివిధ కారణాలతో 109 బేళ్లను వ్యాపారులు తిరస్కరించారు. గరిష్ట ధర రూ.232, కనిష్ట ధర రూ.220, సరాసరి ధర రూ.227.16 పలికింది. వేలంలో వివిధ కంపెనీల ప్రతినిధులు 23 మంది పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

766 పొగాకు బేళ్ల విక్రయం

కొండపి(మర్రిపూడి): కొండపి పొగాకు బోర్డు వేలం కేంద్రంలో గురువారం నిర్వహించిన వేలంలో 766 బేళ్లు కొనుగోలయ్యాయని నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు. పలు గ్రామాల నుంచి 944 బేళ్లు వేలానికి రాగా వాటిలో 178 తిరస్కరణకు గురయ్యాయన్నారు. అత్యధిక ధర రూ.232, అత్యల్ప ధర రూ.220, సరాసరి ధర రూ.227.98 పలికిందని, వేలంలో మొత్తం25కంపెనీలుపాల్గొన్నాయనివివరించారు.

29న మాలకొండ హుండీల లెక్కింపు

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ఆలయ హుండీల లెక్కింపు ఈ నెల 29న చేయనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబీ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. కొండ మీద కల్యాణ మండపంలో ఉదయం 8:30 గంటల నుంచి హుండీలను ఆలయ అధికారుల ఆధ్వర్యంలో లెక్కిస్తామన్నారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

పొన్నలూరు: మండలంలోని ముప్పాళ్ల గ్రామంలో పేకాట ఆడుతున్న ఐదుగురు జూదరులను స్థానిక పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్సై రాజేష్ తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. పేకాట ఆడుతున్న జూదరులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.3,360 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలు

గుడ్లూరు: ఆటో ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన గుడ్లూరు, బసిరెడ్డిపాలెం రహదారిలో శివాలయం వద్ద గురువారం జరిగింది. గుడ్లూరుకు చెందిన సాదినేని రమణయ్య శివాలయం వద్ద జరుగుతున్న శంకుస్థాపన కార్యక్రమానికి వెళ్తుండగా ఆలయం సమీపంలోకి వచ్చేసరికి బసిరెడ్డిపాలెం వైపు నుంచి వస్తున్న ఆటో ఢీకొట్టడంతో రోడ్డు పక్కన పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుని 108లో కందుకూరుకు తరలించారు.

వినియోగదారులకు అవగాహన కల్పించండి



మాట్లాడుతున్న విద్యుత్ ఈఈ హరిబాబు

కనిగిరి రూరల్: పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకంపై వినియోగదారులకు అవగాహన కల్పించాలని విద్యుత్ ఈఈ ఎం హరిబాబు అన్నారు. స్థానిక విద్యుత్ డివిజనల్ కార్యాలయంలో గురువారం విద్యుత్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈఈ హరిబాబు మాట్లాడుతూ ఈ పథకం దిగువ మధ్య తరగతి నివాస వినియోగదారుల ప్రయోజనం కోసం వెబ్ సైట్ పేరుతో సౌర విద్యుత్ పథకం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పథకంలో సోలార్ రూఫ్ టాప్ ప్యానెల్ నెలకు దాదాపు 125 యూనిట్లు ఉత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. వినియోగదారుడు 5 నుంచి 6 ఏళ్ల తర్వాత మూల ధన వ్యయాన్ని తిరిగి పొందుతారని వెల్లడించారు. కార్యక్రమంలో డీఈఈలు ఆర్ ఉమాకాంత్, టి.శ్రీకాంత్, ఏఈలు, ఎల్ఐలు, ఎల్ఎంలు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అమలు జగన్‌కే సాధ్యం



ఇంటింటి ప్రచారంలో దద్దాల మంజు భార్గవి, చైర్మన్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్ సరితారెడ్డి



పామూరు ఎస్టీకాలనీలో ప్రచారం చేస్తున్న నేతలు

కనిగిరి రూరల్: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి చేకూరిందని వైఎస్సార్ సీపీ అభ్యర్థి దద్దాల నారాయణ సతీమణి దద్దాల మంజు భార్గవి అన్నారు. పట్టణంలోని 10,11 వార్డుల్లోని అర్బన్ కాలనీలో చైర్మన్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్ దాసరి పద్మ ఆధ్వర్యంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల మంజు భార్గవి మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనేక పథకాలను అమలు చేసినట్లు చెప్పారు. నవరత్నాల పథకాలతో పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు జల్లెడ పట్టిమరీ అందచేసినట్లు చెప్పారు. మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డిలు మాట్లాడుతూ టీడీపీ పాలనలో పచ్చ చొక్కాల వారికే సంక్షేమ పథకాలు వచ్చేవని గుర్తు చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హతే ప్రమాణికంగా సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికి అందచేసినట్లు వివరించారు. వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, చింతం శ్రీను, దాసరి మురళీ, సూరసాని మోహన్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు రసూల్, కౌన్సిలర్లు శ్రీ రాం సతీష్, దేవరాజ్, అరుణోధర్, కామసాని రాము, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, కంటు గురవయ్య, పండ్ల ఖాదర్, సుధాకర్‌రెడ్డి, డి.అభిమన్యు, మేకల ఆంజనేయులు, రెహిమాన్, వెంకట్రావ్, మౌలాలి, వీరనారాయణ, నాగమణి, భారతీ, షకీలా, నాగూర్‌బీ, దుర్గమ్మ, భాగ్యమ్మ, దుర్గమ్మ, జిలానీ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పామూరు: పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి అన్నారు. పామూరు ఎస్టీకాలనీ, విరాట్‌నగర్‌లో గురువారం ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నవరత్న పథకాలను వివరించి అర్హతే ప్రామాణికంగా కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, ఎంపీగా డాక్టర్ చెవిరెడ్డి బాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో కోఆప్షన్ షేక్.నాయబ్‌రసూల్, వైఎస్సార్‌సీపీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, షేక్.గయాజ్, షేక్.అబ్దుల్, ఇర్రి కృష్ణారెడ్డి, యాటా రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



పెట్లూరులో మాట్లాడుతున్న మంత్రి సురేష్

నేను లోకల్.. అభివృద్ధే నా లక్ష్యం

- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి సురేష్
- టీడీపీ ఎమ్మెల్యే స్వామి అభివృద్ధిని వదిలేసి అవినీతికి పాల్పడ్డాడని ధ్వజం
- కొండపి మండలంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

కొండపి(మర్రిపూడి): కొండపి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నానని, స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. వలస పక్షి అంటూ టీడీపీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టారు. కొండపి మండలంలోని పెట్లూరు, కోయవారిపాలెం, చవటపాలెం, దాదానాయుడుపాలెంలో గురువారం రాత్రి పల్లెపల్లెకు సిద్ధం కార్యక్రమంలో మంత్రి సురేష్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని, ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన మూడు నెలల్లోనే తానేంటో నిరూపించానన్నారు. రూ.1.15 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ, బోర్లు మరమ్మతులు, రోడ్ల మరమ్మతులతో పాటు నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు రూ.2 కోట్ల నిధులు మంజూరు చేయించానని వివరించారు.

అవినీతే స్వామి ఎజెండా

కొండపి ఎమ్మెల్యే స్వామి మాటలు కోటలు దాటతాయని చేతల్లో మాత్రం అభివృద్ధి కానరాదని ఎద్దేవా చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా స్వామికి అవకాశం ఇచ్చారని నియోజకవర్గాన్ని ఏమి అభివృద్ధి చేశాడో చెప్పాలన్నారు. ఆయన చేసిందల్లా మరుగుదొడ్ల బిల్లులు కోట్లాది రూపాయలు స్వాహా చేయడం, నీరు–చెట్టు పథకం కింద ప్రజల సొమ్ము దోచుకోవడం, ఇంకు గుంతల పేరుతో నిధులు స్వాహా చేయడమేనని విమర్శించారు. తనను చెత్త అని విమర్శించారని తాను చెత్తో లేక బంగారమో నియోజకవర్గ ప్రజలు త్వరలోనే నిర్ణయిస్తారని చెప్పారు. 2014 ఎన్నికల్లో 600 హామీలిచ్చి మోసగించిన పచ్చ కూటమికి ఓటేస్తే మళ్లీ అన్యాయం చేస్తారని ప్రజలను హెచ్చరించారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్ జగన్‌ను మరోమారు సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైఎస్సార్ సీపీ కొండపి అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు ఆరికట్ల కోటిలింగం, ఎంపిటిసి ఆరితోటి కోటిరత్నం, జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, చిన్నపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, చింతల వెంకటేశ్వర్లు, రాష్ట్ర సహాయ కార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి, సర్పంచ్ భువనగిరి సత్యన్నారాయణ, మారెడ్డి వెంకటాద్రి, సీహెచ్ బ్రహ్మారెడ్డి, కె.హరిబాబు, గోపవరపు రామ కోటిరెడ్డి, వేముల రమేష్, వేముల శ్రీను, కొల్లూరి సుబ్బారావు, కొల్లూరి నారాయణ, రామరాజు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వైభవంగా శంకుస్థాపన మహోత్సవం



నీలకంఠేశ్వరాలయంలో శంకుస్థాపనలో పాల్గొన్న బుర్రా మధుసూధన్ యాదవ్



శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

గుడ్లూరు: మండల కేంద్రమైన గుడ్లూరులో పురాతన గంగా సమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయం నూతన పునఃనిర్మాణ శంకుస్థాపన మహోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈఓ రామకృష్ణ ఆధ్వర్యంలో వేద పండితులు వేద మంత్రాల నడుమ నీలకంఠేశ్వర, పార్వతి అమ్మవారి, వినాయక ఆలయాల నిర్మాణాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన మహోత్సవం నిర్వహించారు. హోమం, పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు చేశారు. నూతన ఆలయాన్ని రూ.1.80 కోట్లతో నిర్మించనున్నట్లు ఈఓ తెలిపారు. నీలకంఠేశ్వర నూతన ఆలయ నిర్మాణ శంకుస్థాపనలో కందుకూరు అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఆయన్ను ఆశీర్వదించారు. ఆలయ కమిటీ సభ్యులు, ఎంపీపీ పులి రమేష్, సర్పంచ్ శంకర్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కాపులూరి కృష్ణ యాదవ్, జెసీఎస్ కన్వీనర్ కిశోర్, గంగిరెడ్డి, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఆది నరసారెడ్డి



అచ్చాల ఆదినర్సారెడ్డి



బలసాని మోహన్

కనిగిరి రూరల్: కనిగిరి న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం జరిగాయి. బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా అచ్చాల ఆది నరసారెడ్డి, ప్రధానకార్యదర్శిగా బలసాని మోహన్, ఉపాధ్యక్షునిగా యరజాల బాలనారాయణ, జాయింట్ సెక్రటరీగా అచ్చుత సుబ్బారావు, కోశాధికారిగా బుర్రి శ్రీనివాసరావు, ఈసీ మెంబర్లుగా మాసిపోగు చంద్రబాబు, మద్దెల విద్యా యాదవ్, పి.రామకృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా న్యాయవాది చింతగుంట్ల సాల్మన్‌రాజు వ్యవహరించారు.

పాలిసెట్ పరీక్షకు ఉచిత శిక్షణ

కందుకూరు రూరల్: కందుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్–2024 ప్రవేశ పరీక్షకు ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఉచిత శిక్షణ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కె.మస్తానయ్య తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా అర్హత ఉన్న విద్యార్థులకు పాలిసెట్ ఉచిత కోచింగ్ అందిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించాలని కోరారు.

టీడీపీలో చేరింది ఆ పార్టీ వారే

- 50 కుటుంబాలు టీడీపీలోకి వెళ్లడం పచ్చి అబద్ధం
- వైఎస్సార్‌సీపీ మర్రిపూడి మండల అధ్యక్షుడు మల్లికార్జునరావు



మాట్లాడుతున్న దొడ్డాలి మల్లికార్జునరావు

మర్రిపూడి: మండలంలోని రావిళ్లవారిపాలెం గ్రామ పంచాయతీలో 50 కుటంబాలు ఎమ్మెల్యే స్వామి సమక్షంలో టీడీపీలో చేరినట్లు అబద్ధాలు ప్రచారం చేయడం సిగ్గుచేటని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దొడ్డాలి మల్లికార్జునరావు విమర్శించారు. పార్టీలో చేరికలపై పచ్చ పత్రికల్లో పచ్చి అబద్ధాలు రాయిస్తూ డబ్బా కొట్టుకోవడం టీడీపీ నేతలకే చెల్లిందని ఎద్దేవా చేశారు. మండలంలోని నర్సరాజుపాలెంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎమ్మెల్యే స్వామి టీడీపీ కార్యకర్తలకే కండువాలు కప్పారని, వైఎస్సార్ సీపీని ఎవరూ వీడలేదని స్పష్టం చేశారు. మునిగిపోతున్న నావ లాంటి టీడీపీలోకి ఎవరైనా వెళ్తారా అని ప్రశ్నించారు. అన్ని వర్గాల వారికి జగనన్న ప్రభుత్వంలోనే న్యాయం జరిగిందని, బడుగు, బలహీన వర్గాలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉన్నాయన్నారు. కొండపి వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఆదిమూలపు సరేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. సమావేశంలో లగడపాటి మాధవరావు, చేకూరి శ్రీనివాసరావు, పాలెపు బ్రహ్మయ్య, గుట్లపల్లి పెద సుబ్బరాయుడు, గుట్లపల్లి మల్లికార్జునరావు, కె.మునిస్వామి, జి.బ్రహ్మయ్య ఉన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి సురేష్



మంత్రి సురేష్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్త

పొన్నలూరు: రాష్ట్రంలోని పేద ప్రజల అభ్యున్నతి ముఖ్యమంతి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మండలంలోని చెరుకూరు గ్రామానికి చెందిన నల్లమోతు కొండలరావు, శ్రీలక్ష్మి కుటుంబ సభ్యులు గురువారం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి మంత్రి సురేష్, జడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన నచ్చే ఈ రోజు ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు స్వచ్ఛందంగా వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, వైఎస్ ఎంపీపీ అనుమోలు శివయ్య, సొసైటీ చైర్మన్ గొర్రెపాటి మహేష్, నల్లమోతు నరసింగరావు, కాటా మల్లికార్జునరావు, సీహెచ్ తిరుపతిస్వామి, వడ్డే మాధవరావు, కాటా మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

సెక్టార్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్



పాల్గొన్న సెక్టార్ అధికారులు

- ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్

కనిగిరి రూరల్: బూత్ స్థాయిలో సెక్టార్ అధికారులే పూర్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్ అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయ అవరణలో నియోజకవర్గ స్థాయి ఎన్నికల పోలింగ్ బూత్ సెక్టార్ అధికారులతో సమీక్షా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ సెక్టార్ అధికారులు ఎన్నికల విధి విధానాలు, పోలింగ్ బూత్‌లలోని ఈవీఎం, వీవీప్యాడ్, ఈయులపై పూర్తి స్థాయిలో అవగాహన కల్గి ఉండాలన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకున్న తర్వాత, ఈవీఎంల భద్రతకు తీసుకోవాల్సిన పటిష్ఠ చర్యల గురించి వివరించారు. ప్రతి సెక్టార్ అధికారికి ఇద్దరు టెక్నికల్ అసిస్టెంట్లను ఇస్తామన్నారు. బూత్‌లలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి ముగిసేంత వరకు సెక్టార్ అధికారుల విధులపై అవగాహన కల్పించారు. శిక్షకుడు, ఏఎస్ఓ పిల్లి వెంకట రమణారెడ్డి ఈవీఎం, వీవీప్యాడ్, ఈయుల వినియోగం, తదితర అంశాలను గురించి శిక్షణ ఇచ్చారు. సెక్టార్ అధికారులకు మిషన్‌ల వినియోగం, మిషన్ల కమిషనింగ్, వాటి భద్రతా విధానం గురించి శిక్షణ ఇచ్చారు. ఆరు మండలాల తహసీల్దార్‌లు ఏ సురేష్, షకీల్ పాష, కిషోర్‌రెడ్డి, డానియేల్ ఏ పద్మావతి, డీటీ రమేష్, నియోజకవర్గంలోని 39 మంది సెక్టార్ అధికారులు, అసిస్టెంట్ అధికారులు పాల్గొన్నారు.

నేడు బుర్రా ఆత్మీయ సమావేశాలు

ఉలవపాడు: మండల పరిధిలోని మూడు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ శుక్రవారం ఆత్మీయ సమావేశాలు నిర్వహించనున్నట్లు మండల కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. సాయంత్రం 5 గంటలకు బద్దిపూడిలో, 7 గంటలకు కృష్ణాపురంలో, 8 గంటలకు భీమవరంలో సమావేశాలు జరుగుతాయన్నారు. నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

పామూరు: మండలంలోని బొట్లగూడూరులో ఓ వ్యక్తి అక్రమంగా మద్యం తరలిస్తుండగా గురువారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై సైదుబాబు తెలిపారు. అతని వద్ద నుంచి 3 ఫుల్ మద్యంబాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

సాయుధ బలగాల కవాతు

ఉలవపాడు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలో సాయుధ బలగాల కవాతు నిర్వహించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉలవపాడు, కరేడు, చిన్న పల్లెపాలెం గ్రామాల్లో కవాతు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ప్రశాంతంగా వినియోగించుకోవడానికి తామంతా సహకరిస్తామని, నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని తెలియచేయడానికి ఈ కవాతు నిర్వహించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్సై బాజిరెడ్డి తెలిపారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

కందుకూరు: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మళ్లీ చేసుకుందామని వైఎస్సార్ సీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ సతీమణి లక్ష్మి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి ఆమె 7వ వార్డులోని సంతోష్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లిన ఆమె ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తూ బుర్రాకు అండగా నిలవాలని కోరారు. ప్రతి ఇంటికి లక్షల్లో ఆర్థికంగా చేయూతనందించిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని, అలాంటి వ్యక్తి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత పెద్ద మొత్తంలో సాయం అందించిన దాఖలాలు లేవన్నారు. ఈ ప్రభుత్వంలో పేదలంతా సంతోషంగా ఉన్నారని చెప్పారు. కందుకూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు బుర్రాను గెలిపించాలని, ప్రతి ఒక్కరికీ బుర్రా అన్ని విధాలా అండగా ఉంటారని వివరించారు. ఈ సందర్భంగా బుర్రా లక్ష్మికి వార్డు నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫి, జేసీఎస్ కోఆర్డినేటర్ ముప్పవరపు కిశోర్, సచివాలయ కన్వీనర్లు షేక్ హమీద్, నషీర్, ఆరీఫ్, గణేశం గంగిరెడ్డి, రేణమాల అయ్యన్న, డీసీహెచ్ మాలకొండయ్య, నాగభూషణం, కుండా అంజిరెడ్డి, అమీర్, సమీర్, మాజిద్, ముజఫర్, హబీబుల్లా, రహీం, దస్తగిరి, రావినూతల రాజు, హరి, జె ఇజ్రాయేల్, ఈశ్వరరావు, తల్లపనేని గోపి, చీమకుర్తి కృష్ణారెడ్డి, చనమాల కోటేశ్వరరావు, పంది నరసింహం, కొత్తా రాఘవరెడ్డి, శ్రీరామ కుమారస్వామి, కామాక్షినాయుడు, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

వలేటివారిపాలెం (లింగసముద్రం): మండలంలోని మాలకొండరాయునిపాలెంలో కందుకూరు అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ తనయుడు బుర్రా వెంకటసాయి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో సర్పంచ్ ఒంటెల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రచారం సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు ఆసరా, చేయూత పలు పథకాలు అమలు చేసి ఆర్థికంగా బలోపేతం చేశారన్నారు. ఎంపీగా విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా బుర్రా మధుసుదన్‌యాదవ్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ పి.తిరుపతిరెడ్డి, ఎంపీపీ పెన్నా కిష్టయ్య, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు మేకన బోయిన శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు సీమల శ్రీనివాసరావు, మట్ల వేణు, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కేంద్ర బలగాల కవాతు



మర్రిపూడిలో కవాతు చేస్తున్న సాయుధ బలగాలు



రామచంద్రాపురంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్న ఎస్సై

జరుగుమల్లి: సార్వత్రిక ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గురువారం కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. మండల పరిధిలోని పచ్చవ, వర్ధినేనివారిపాలెం, కామేపల్లి, పీరాపురం, నర్సింగోలు, రామచంద్రాపురం, గ్రామాల్లో ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలు కవాతు చేశాయి. ఎస్సై మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. సమస్యాత్మక గ్రామాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.

స్వేచ్ఛగా ఓటు వేయండి

మర్రిపూడి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్సై శివబసవరాజు సూచించారు. గురువారం మండల కేంద్రమైన మర్రిపూడిలో సాయుధ బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నేపథ్యంలో కేసులు నమోదైతే జీవితం ప్రశ్నార్థకంగా మారిపోతుందని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.